మహిళలను విస్మరించడం దారుణం

తల్లమల్ల శ్వేత హస్సేన్

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 3: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జనగణనను స్వాగతిస్తున్నామని తెలంగాణ మహిళా విద్యావంతుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తల్లమల్ల శ్వేత హస్సేన్ అన్నారు. కానీ నగణనలో మహిళలను విస్మరించడం దారుణమన్నారు. జనాభాలో సగభాగం ఉన్న మహిళలను జనాభా లెక్కల్లో గుర్తించకపోవడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. మహిళల ఓట్లు కావాలి కానీ, వారిని గుర్తించరా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. బహుళ ప్రయోజనాల కోసం చేపట్టిన కులగణన కేవలం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు మాత్రమే వర్తింపజేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అభివృద్ధికి రిజర్వేషన్లను రాజ్యాంగంలో పొందుపరిచిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరిచిపోయిందని ఎద్దేవా చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కులాల వారీగా మహిళలను ప్రత్యేకంగా గుర్తించి, మహిళా జనాభాను, వారి శాతాన్ని కూడా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై వివిధ మహిళా సంఘాలు మౌనం వహించడం సిగ్గుచేటని విమర్శించారు.

జరిమానా.. జైలు శిక్ష

కాచిగూడ, ఫిబ్రవరి 3: మద్యం సేవించి వాహనాలు నడిపిన వాహన దారులకు కోర్టు జరిమానా, జైలు శిక్షను విధించింది. కాచిగూడ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ ఎ.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇటీవల కాచిగూడ, బర్కత్‌పురలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 18 మందిపై కేసులు నమోదు చేశారు. సోమవారం నాంపల్లి 7వ జేఎఫ్ఎంసీ కోర్టులో హాజరుపరుచగా 15 మందికి రూ.2,100ల జరిమానా, ము గ్గురికి 4 రోజుల జైలు శిక్షను న్యాయమూర్తి విధించారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ కేసుల్లో జైలుశిక్ష, జరిమానాతోపాటు లైసెన్స్ కూడా రద్దవుతుందని అన్నారు.

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన

నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే తలసాని

బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 3: భోలక్‌పూర్‌లోని మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదిత్యాది నవగ్రహ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా జరిగింది. వేద పండితులు మూడురోజుల పాటు విగ్రహాల ప్రతిష్ఠ పూజలు నిర్వహించారు. సోమవారం జరిగిన పూజలకు సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శివాలయంలో లింగార్చన అనంతరం నవగ్రహాలను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరాములు, ఆలయ అర్చకులు తలసానికి తీర్థప్రసాదాలు అందజేసి, సన్మానించారు. అనంతరం నవగ్రహ విగ్రహదాతలను ఎమ్మెల్యే తలసాని సన్మానించారు. కార్పొరేటర్ కె.హేమలత, మాజీ కార్పొరేటర్ ఏసూరి సావిత్రి, బీఆర్ఎస్ నాయకులు ఏసూరి మహేశ్, వెంకటేశన్‌రాజు, లక్ష్మిపతి, నాగలక్ష్మి, ప్రేమ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, కుమార్‌యాదవ్, వెంకట్, రాజేందర్, నారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



కార్పొరేటర్లు సునీత, శైలజతో కలిసి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మారావు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 3: వైద్య సేవలకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్ ప్రాముఖ్యతను కల్పిస్తున్నారని నియోజకవర్గానికి చెందిన వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, బీఆర్ఎస్ యువ నాయకులు పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ డివిజన్లలోని లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సోమవారం సీతాఫల్‌మండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్లు శైలజ, సునీత, ప్రసన్నలక్ష్మి, బీఆర్ఎస్ యువ నేత తీగుల్ల రామేశ్వర్‌గౌడ్ ముఖ్యఅతిథులుగా పాల్గొని రూ.ఆరు లక్షల విలువజేసే 23 చెక్కులను, రూ.2 లక్షల ఎల్ఓసీ పత్రాలను రోగులకు అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సికింద్రాబాద్ ప్రజలు తమ అవసరాలకు సీతాఫల్‌మండిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. పార్టీ నేతలు నారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నాలా పనులు పరిశీలించిన ఎమ్మెల్యే

రాంనగర్‌లో బాప్టిస్టు చర్చి వద్ద నాలా పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

ముషీరాబాద్, ఫిబ్రవరి 3: ముషీరాబాద్ డివిజన్ రాంనగర్ బాప్టి చర్చివద్ద కొనసాగుతున్న నాలా అభివృద్ధి పనులను స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్ సోమవారం పరిశీలించారు. పనులు చేపడుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, డ్రైనేజీ పైపులైన్ల సమస్యలను శాశ్వతంగా పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. నాలాల్లో పూడికతీత పక్కాగా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ డీఈ గీత, బీఆర్ఎస్ యూత్ విభాగం నేత ముఠా జయసింహ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పద్మారావుకు పలువురి పరామర్శ

సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుతో మాట్లాడుతున్న నాయకులు

సికింద్రాబాద్, ఫిబ్రవరి 3: ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందిన సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావుగౌడ్‌ను పలువురు నాయకులు పరామర్శిస్తున్నారు. ఆయన ఆరోగ్యంగా ఉంటూ తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని నాయకులు, ప్రజలు, ఆయన అభిమానులు కోరుతున్నారు. పార్టీలకతీతంగా నాయకులు మోండ మార్కెట్‌లోని ఎమ్మెల్యే నివాసానికి తరలివెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్నారు. నాయకులు పి.రవిప్రసాద్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పరామర్శించారు.

బీఆర్ఎస్ నాయకుడి మృతికి ఎమ్మెల్యే సంతాపం

సుదర్శన్‌రావు మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

బేగంపేట్, ఫిబ్రవరి 3: సనత్‌నగర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు సుదర్శన్‌రావు మృతి పట్ల సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సంతాపం తెలిపారు. క్రిస్టియన్ మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న సుదర్శన్‌రావు మృతి విషయం తెలుసుకొని సోమవారం ఆదిత్యనగర్‌లోని వారి నివాసానికి వెళ్లి ఆయన మృతదేహంపై పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు ఖలీల్, నామన సంతోష్ మణికుమార్, శేఖర్, షాబాద్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'వేల గొంతులు లక్షల డప్పులు విజయవంతం చేయండి'

వేల గొంతులు, లక్షల డప్పులు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 3: ఈనెల 7న నిర్వహించబోయే వేల గొంతులు, లక్షల డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వివిధ విద్యార్థి సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సంబంధిత వాల్‌పోస్టర్‌ను ఓయూ ఆర్ట్స్ కళాశాల ఆవరణలో సోమవారం ఆవిష్కరించారు. పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో వర్గీకరణను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగలు తీవ్రంగా నష్టపోతారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాలుగా జరిగిన అన్యాయమే మళ్లీ జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు కొమ్ము శేఖర్, రాజు, శివ, వరంగల్ రవి, సోమశేఖర్, కార్తీక్, డాక్టర్ పల్లెర్ల సుధాకర్, వలిగొండ నరసింహ, జంగిలి దర్శన్, మధుసూదన్, కొత్తపల్లి తిరుపతి, పాపారావు, అరుణ్, ఉదయ్, వెంపటి సైదులు, అనిల్, మహేశ్, నాగరాజు, అజయ్, పరుశురాం, విజయ్, వెంకట్, రవి, హరీశ్, రవితేజ, నిఖిల్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమానికి కొత్తపల్లి మద్దతు

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 7న నిర్వహించనున్న వేల గొంతులు, లక్ష డప్పుల కార్యక్రమానికి సంపూర్ణ మద్దతు తెలుపుతున్నట్లు ఓయూజేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి ప్రకటించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసే ముందుగానే వర్గీకరణ అమలు చేసి ఎస్సీలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

బీమా వైద్య సేవల శాఖను మూసివేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కుట్రపూరితంగా ఈఎస్ఐ సొసైటీ ఏర్పాటు చేసే ప్రయత్నాలను వ్యతిరేకిస్తున్నామని టీఎన్‌జీఓ బీమా వైద్య సేవల శాఖ (ఈఎస్ఐ) ఉద్యోగులు అన్నారు. సోమవారం (ఏడో రోజై) డైరెక్టరేట్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టీఎన్‌జీఓ డైరెక్టరేట్ యూనిట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.వీరన్నగౌడ్ మాట్లాడుతూ ఈఎస్ఐ దవాఖానలు, డిస్పెన్సరీల ద్వారా 20 లక్షల మంది కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న బీమా వైద్యసేవల శాఖను యథావిధిగా కొనసాగించాలని అన్నారు. – బన్సీలాల్‌పేట్, ఫిబ్రవరి 3:

ఆకట్టుకున్న హరికథా మహోత్సవాలు

కళాకారులను సత్కరిస్తున్న ఎల్వీ సుబ్రహ్మణ్యం, కేవీ రమణచారి, తదితరులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 3: కిన్నెర ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం శృంగేరి శంకర మఠంలో హరికథా మహోత్సవాలు ఘనంగా జరిగాయి. యడవర్తి రమణయ్య భాగవతార్ చేత భక్త మార్కండేయ హరికథా గానం పలువురిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎల్వీ సుబ్రహ్మణ్యం, ముదిగొండ శివప్రసాద్ పాల్గొని కళాకారులను సత్కరించారు. కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు డాక్టర్ కేవీ రమణచారి, సుబ్బారావు, వెంకటరావు, మద్దాళి రఘురామ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సహకారం అందజేస్తాం

విజేతకు ట్రోఫీ అందజేసిన బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసీన్

బొల్లారం, ఫిబ్రవరి 3: క్రీడాకారులకు తన వంతు సహకారం అందిస్తానని కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసీన్ అన్నారు. చోటు మామ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ పోటీలు కంటోన్మెంట్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బీఆర్ఎస్ మైనార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ యాసీన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు ట్రోఫిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఇనిస్టిటూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు చెఫ్స్ రైడ్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించారు. అలెన్‌డి మేళో ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెనరీ అకాడమీ ఆఫ్ ఇండియా విద్యార్థులు పాల్గొన్నారు. విద్యానగర్‌లోని ఇనిస్టిటూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సోమవారం చెఫ్స్ రైడ్ పేరుతో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు సైఫ్, వాజిద్, సత్యసాయి, పవన్, అరిక్ తదితరులు పాల్గొన్నారు.

– సికింద్రాబాద్, ఫిబ్రవరి 3:

కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3: కార్మికులకు సంక్షేమ పథకాలను ప్రభుత్వమే వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేయాలని భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం(బీఎన్ఆర్‌కేఎస్) అధ్యక్షుడు కామల్ల అయిలన్న డిమాండ్ చేశారు. సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అమలు చేస్తున్న స్కీంలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని సోమవారం ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ భవన, నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న ప్రమాద, సహజ మరణం, శాశ్వత, పాక్షిక అంగవైకల్యం పథకాలను ఇన్సూరెన్స్ కెంపెనీలకు టెండర్ల ద్వారా అప్పగించి ప్రభుత్వం తన బాధ్యతల నుంచి తప్పుకోవాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నిధులను దారి మళ్లించకుండా కార్మికుల సంక్షేమం కోసమే ఖర్చు చేయాలని అన్నారు. గత ప్రభుత్వం అసెంబ్లీలో ప్రకటించిన లక్ష మోటార్ సైకిళ్లను కార్మికులకు వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు మెరుగు యాదగిరి, చెర్లపల్లి వెంకటయ్య, హరిశ్చంద్ర, షేక్‌అలీ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

కేంద్ర బడ్జెట్‌కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య, తదితరులు

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3: కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని, కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, ఆదానీ, అంబానీలకు అనుకూలంగా ఉందనీ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య మండిపడ్డారు. సీపీఎం గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఆర్టీసీ క్రాస్ రోడ్స్‌లో పెద్ద ఎత్తున్న నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. సీపీఎం సిటీ కమిటీ కార్యదర్శి ఎం.వెంకటేశ్ అధ్యక్షతన జరిగిన ఆందోళన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాగయ్య హాజరై మాట్లాడారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేటర్ శక్తులకు అనుకూలంగా ఉందనన్నారు. రైతులకు, కార్మికులతో పాటు పేద ప్రజానికానికి ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులు కోత విధించారని ఆయన ఈ సందర్భంగా మండిపడ్డారు. రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు బండారు రవికుమార్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కమిటీ చైర్మన్ డీజీ నర్సింహారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం పోరాడాలని సూచించారు. మొక్కుబడి పోరాటాలతో ఏం సాధించలేరని గుర్తు చేశారు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెంటనే అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు టి.జ్యోతి. సీపీఎం రాష్ట్ర, కేంద్ర, నగర నాయకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టాలపై గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య

మారేడ్‌పల్లి, ఫిబ్రవరి 3: రైలు కింద పడి గుర్తుతెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సికింద్రాబాద్ రైల్వే పోలీసు స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లోని ప్లాట్ ఫారం-2లో సోమవారం ఉదయం 4 గంటలకు రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వయసు సూమారు 45-50 ఏండ్లు ఉంటాయని, ఒంటిపై తెలుపు రంగు టీషర్టు, గ్రీన్ కలర్ స్వెటర్, తెలుపు రంగు లుంగీ ధరించి ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. మృతుడి ఆత్మహత్యకు గల పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

కవన కుసుమాలు ఆవిష్కరణ

రవీంద్రభారతి: భవాని సాహిత్య వేదిక కరీంనగర్ ఆధ్వర్యంలో వైరాగ్యం ప్రభాకర్ అధ్యక్షతన డాక్టర్ అన్నమరాజు సుమాల్య రచించిన కవన కుసుమాలు పుస్తకావిష్కరణ జరిగింది. ప్రభాకర్ సభా అధ్యక్షత వహించిన కార్యక్రమానికి వక్తలుగా తెలుగు వర్సిటీ సాహిత్య పురస్కార అవార్డు గ్రహీత కాంచనపల్లి గోవర్ధన్ రాజు పుస్తకావిష్కరణ చేశారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ విలువలు, మానవ సంబంధాలను స్మరిస్తూ కవితా కుసుమాలతో కూర్చిన కవితా సంపుటి కవన కుసుమాలని అన్నారు.

విచిత్రాలు గ్రంథావిష్కరణ

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న బైస దేవదాసు, పలువురు ప్రముఖులు

ముషీరాబాద్, ఫిబ్రవరి 3: మానస ఆర్ట్ థియేటర్స్, జీఎస్ఆర్ అండ్ ఫ్రెండ్స్ ఈవెంట్స్ ఆధ్వర్యంలో సోమవారం చిక్కడపల్లి త్యాగరాయ గానసభలో ప్రముఖ కవి, గాయకుడు గట్టుపల్లి సీతారామరావు రచించిన విచిత్రాలు గ్రంథావిష్కరణ సభ జరిగింది. కార్యక్రమంలో నేటి నిజం సంపాదకుడు బైస దేవదాసు ముఖ్యఅతిథిగా పాల్గొని విచిత్రాలు గ్రంథాన్ని ఆవిష్కరించారు. అంతముందు నిర్వహించిన సినీ సంగీత విభావరి శ్రోతలను అలరించింది. ఆచార్య టి.గౌరీశంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీతారామరావు, బండారుపల్లి రామచంద్రరావు, లలితవాణి, రఘుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ఘటనల్లో రైలు ఢీకొని ఇద్దరు మృతి

కాచిగూడ, ఫిబ్రవరి 3: పట్టాల పక్కన వెళ్తుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందాడు. కాచిగూడ రైల్వే ఇన్‌స్పెక్టర్ ఎల్లప్ప వివరాల ప్రకారం మైలార్‌దేవులపల్లికి చెందిన భీంరావ్(49) ప్రైవేటు ఉద్యోగి. ఆదివారం రాత్రి బుద్వేల్-ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాల పక్కన వెళ్తుండగా గుర్తుతెలియని రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందిన ఘటన కాచిగూడ రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. వట్టేపల్లి ప్రాంతానికి చెందిన మహ్మద్ రహీం(35) కూరగాయల వ్యాపారి. సోమవారం బుద్వేల్-ఫలక్‌నుమా రైల్వేస్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొనడంతో మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గ్రంథాలయాల్లో అందుబాటులో పుస్తకాలు



పూజల్లో పాల్గొన్న నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి

చిక్కడపల్లి, ఫిబ్రవరి 3: నగర గ్రంథాలయంతో పాటు, అనుబంధ గ్రంథాలయాల్లో పాఠకులకు అనుగుణంగా అన్ని పుస్తకాలు అందుబాటులో పెడుతున్నామని నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ముఖ్యంగా పోటీ పరీక్షలకు సిద్ధమైయ్య అభ్యర్థులకు అవసరమయ్యే పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు కూడా అందుబాటు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. చిక్కడపల్లిలోని నగర గ్రంథాలయ సంస్థలో వసంత పంచమి సందర్భంగా గ్రంథాలయ అవరణంలో ఉన్న సరస్వతిదేవీ విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పద్మజ, గ్రంథాలయ అధికారులు, ఉద్యోగులు అవినాశ్, వెంకటేశ్వర్‌రెడ్డి, వెంకటేశ్‌యాదవ్, రామ్మోహన్‌రావు, సుఖేశ్, మహేందర్, ముత్యం, యాదమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్ఞాన సరస్వతి ఆలయంలో

బన్సీలాల్‌పేట్: వసంత పంచమి సందర్భంగా న్యూబోయిగూడలోని జ్ఞాన సరస్వతి ఆలయంలో పూజలు జరిగాయి. జంటనగరాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి పోటెత్తారు. సుమారు వెయ్యి మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఆలయ ధర్మాధికారి కళా వీఎస్ జనార్దనమూర్తి పర్యవేక్షణలో భక్తులు సరస్వతి హోమంలో పాల్గొన్నారు.

IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL DISTRICT AND SESSIONS JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT :: AT : MALKAJGIRI
O.S.No. 1025 of 2016

Between:
Sri Bvr Mohan Reddy & Another ...Plaintiffs
Versus
Sri N Pradeep Rao & Others ...Defendants

To
01) **Sri N Pradeep Rao,** S/o. Late N Yethi Raja Rao, R/o. Plot Nos. 174 & 175, Saipuri Colony, Sainikpuri Secunderabad. **...Deft No. 1**
02) Smt. **Indira Seshagiri Rao**, W/o. Sri NV Seshagiri Rao, R/o. H.No. 2-2-1105/34, Tilak Road, Hyderabad-29. **...Deft No. 5**
03) Sri Narsing Yadav, S/o. Satynarayana Yadav, R/o. H.No. 1-49, Turkaplaly, Bollarum, Secunderabad. **...Deft No. 9**

Please take notice that the Plaintiffs above named had filed a Civil Suit for Declaration of title and recovery of Possession in respect of Suit Schedule Property bearing O.S.No. **1025** of 2016 against Defendants 1 to 9, in which you are arrayed as Defendants 1, 5 and 9. The matter is coming up for your appearance in the main suit. The Suit bearing O.S.No. **1025** of 2016 stands posted to **17/02/2025** for your appearance. So, please make it convenient to attend the Honourable Principal District & Sessions Judge, Medchal-Malkajgiri District at Malkajgiri on **17/02/2025 at 10.30 a.m.** either in person or through Counsel when the matter is called, failing to appear on the said date the matter will be decided as per law in your absence.

By order of Court
SHYAM SUNDER MURTHY, SUNIL KUMAR T, Advocates
Office at: A207 Gokuldam Apts., H.No. 3-4-791 & 3-4-791/1, Kacheguda, Hyderabad-27.
Counsel for Plaintiffs